**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.12-06-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/126 - ది.07-04-2012 తేది గల రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి లేఖ నెం.Rc.A6/585/12 నందు ప్రస్తుతము బాల భవన్‌ను ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ వారి భవనము నందు నడుపుచున్నామని, కానీ సదరు భవనమును ఖాళీ చేయవలసినదిగా ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ వారు కోరిన దాన్పై నగరపాలక సంస్థకు సంబంధించిన సింగ్‌నగర్ నందలి స్కూల్ భవనమునందు ఏర్పాటు చేయుటకుగాను అనుమతించవలసినదిగా కోరినారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వారి రిమార్కుల నందు సదరు సింగ్‌నగర్ నందలి 23వ డివిజన్ స్కూలును నూతనముగా నిర్మించిన జక్కంపూడి గృహ సముదాయములలోని నూతనముగా నిర్మించిన పాఠశాలకు మార్చడం జరిగినదని ప్రస్తుతము 23వ డివిజన్ ఎలిమెంటరీ పాఠశాల భవనం మొత్తము ఖాళీగా ఉన్నదని తెలియజేసినారు.

ఈ విషయములో తెలియజేయునదేమనగా సదరు స్కూలు భవనమును బాల భవన్ మరియు ఆర్.యస్.టి.సి. హాస్టల్ నడుపుకొనుటకుగాను "బాల భవన్ - విజయవాడ నగరపాలక సంస్థ" అను నామకరణముతో ఎటువంటి అద్దె లేకుండా, విద్యుత్ ఛార్జీలు సదరు బాల భవన్ వారే చెల్లించుకొనేలాగా, సదరు స్కూలు భవనముయందు బాల భవన్ మరియు ఆర్.యస్.టి.సి. హాస్టల్ తప్ప వేరొక అవసరమునకు వినియోగించకుండా ఉండేలా మరియు సదరు కేటాయింపును నగరపాలక సంస్థ వారి అవసర నిమిత్తము అవసరమైన యెడల ఎటువంటి నోటీసు లేకుండా సదరు కేటాయింపు ఉత్తర్వులను రద్దుపరచే హక్కు నగరపాలక సంస్థకు ఉండు విధముగా ఒక సంవత్సర కాలముపాటు భవనమును బాల భవన్ మరియు ఆర్.యస్.టి.సి. హాస్టల్ వారికి కేటాయించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచబడిన ఆఫీసు సూచన చదివి వినిపించడమైనది. (ఆర్.సి. కె1-106210/2009)

2/127- నగరపాలక సంస్థ పరిధిలో గల జి.ఎస్. రాజు రోడ్డులో కాలువ గట్టు, పోరంబోకు స్థలము నందు పాస్టర్ పి.అబ్రహాము చర్చిని నిర్వహించేవారు. సదరు స్థలము జి.ఎస్.రాజు రోడ్డు వైడనింగ్ నందు చర్చిని నగరపాలక సంస్థ వారు తొలగించి క్రొత్త రాజరాజేశ్వరిపేటలోని 2961 ప్లాటును నగరపాలక సంస్థ వారు అతనికి కేటాయించినారు. తదుపరి G+3 JNNURM హౌసింగ్ స్కీము క్రింద నగరపాలక సంస్థ వారు అతనికి యిచ్చినటువంటి క్రొత్త రాజరాజేశ్వరిపేటలోని 2961 ప్లాటును స్వాధీనము చేసుకొని, G+3 హౌసింగ్‌ను నిర్మించినారు.

సదరు అర్జీదారు అయినటువంటి పాస్టర్ పి.అబ్రహాము, చర్చి ఆఫ్ క్రైస్ట్ వారి అర్జీ దీర్ఘ కాలముగా పరిశీలనలో ఉన్నందున మరియు చర్చిని కోల్పోవుట వలన, ది.8-2-2012 నాటి అధికారుల సూచన మేరకు, అతనికి క్రొత్త రాజరాజేశ్వరిపేటలో ప్లాటు నెం.1602 - 40 చ.గ.లు మరియు ప్లాటు నెం.1603 - 40 చ.గ.లు కేటాయించుటకుగాను అనుమతి కొరకు ఈ ఫైలును కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (ఆర్.సి.జి2-10261/2003)

3/128- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో 6వ డివిజను నందు గల పార్థివ యువజన సంఘం (Group No: 3211A) లో సి.యం.ఇ.వై. వర్కరుగా పని చేయుచున్నటువంటి శ్రీ ముల్కి నాంచారయ్య, ది.18-04-2012న ఉదయము పూట రాజీవ్‌నగర్ నుండి సైకిలుపై విధులకు వచ్చుచున్న సమయమున ముత్యాలంపాడు, గవర్నమెంటు ప్రెస్ వద్ద గుర్తు తెలియని వాహనము ఢీకొని అక్కడికక్కడే మరణించటము జరిగినది.

డి.24-05-2012న గల శ్రీమతి ముల్కి అంజలీదేవి, భర్త: లేటు ముల్కి నాంచారయ్య వారి అర్జీలో వారి కుటుంబమునకు ఎటువంటి ఆధారము లేదని అందుచేత వారికి రూ.50,000/-లు ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసినదిగాను కోరియున్నారు.

కావున అర్జీదారురాలైన శ్రీమతి ముల్కి అంజలీదేవి, భర్త: లేటు ముల్కి నాంచారయ్య, సి.యం.ఇ.వై. వర్కరు వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్15-129089/2011)

4/129- విజయవాడ నగరపాలక సంస్థలో టైమ్ స్కేలు యన్.యం.ఆర్. డ్రైవర్లుగా పనిచేయు వారికి హెచ్.ఆర్.ఎ. మరియు వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయగోరుతూ ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ నందు ఓ.ఎ. నెం.7335/2010 దాఖలు చేసిన శ్రీ తణుకు నాగేశ్వరరావు మరియు 8 మంది ఇతర టైమ్ స్కేలు యన్.యం.ఆర్. డ్రైవర్లకు సదరు కేసు నందు తీర్పు ననుసరించి వారికి టైమ్ స్కేలు మంజూరు చేసిననాటి నుండి హెచ్.ఆర్.ఎ. మరియు వార్షిక ఇంక్రిమెంట్లను మంజూరు చేయుటకు, మరియు ఎప్పటికప్పుడు జరిగిన వేతన సవరణను అమలుచేయుటకు తగిన చర్యలు తీసుకొనుటకు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని ఆదేశించుచూ జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.405, యం.ఎ & యు.డి.(డి.1) డిపార్టుమెంటు, తేది:30-03-2012ను సమాచారము మరియు రికార్డుచేయు నిమిత్తము మరియు అందుపై సదరు ప్రభుత్వ ఉత్తర్వులు వెంటనే అమలుపరచుటకుగాను కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారిని అనుమతించుచూ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు మంజూరు చేసిన ఉత్తర్వులు Roc.No.7691/2012-M2, డి.25-04-2012ను అమలుపరచుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి5-5409 / 93)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**పు ర ప రి పా ల నా  శా ఖ**

శ్రీ బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ వారి నుండి.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. 04-07-2012

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

డి.12-06-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

**డి.12-06-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానములు**

1/126 - విద్యుత్ ఛార్జీలు ఆర్.యస్.టి.సి.వారే చెల్లించవలసినదిగా తీర్మానించుచూ ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

2/127 - వాయిదా వేయడమైనది.

3/128 - ఆమోదించడమైనది.

4/129 - ఆమోదించడమైనది.

సం./- బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.